| | |
|---|---|
| Test Paper : **III** | Test Booklet Serial No. : ____________ |
| Test Subject : **EDUCATION** | OMR Sheet No. : ____________ |
| Test Subject Code : **A-06-03** | Hall Ticket No. [ ] [ ] [ ] [ ] [ ] [ ] [ ] [ ] [ ] (Figures as per admission card) |

**Name & Signature of Invigilator**

Name : ______________________ Signature : ______________________

**Paper : III**
**Subject : EDUCATION**

Time : 2 Hours 30 Minutes | Maximum Marks : 150

Number of Pages in this Booklet : 16 | Number of Questions in this Booklet : **75**

## Instructions for the Candidates

1. Write your Hall Ticket Number in the space provided on the top of this page.
2. This paper consists of seventy five multiple-choice type of questions.
3. At the commencement of examination, the question booklet will be given to you. In the first 5 minutes, you are requested to open the booklet and compulsorily examine it as below :
   (i) To have access to the Question Booklet, tear off the paper seal on the edge of this cover page. Do not accept a booklet without sticker-seal and do not accept an open booklet.
   (ii) **Tally the number of pages and number of questions in the booklet with the information printed on the cover page. Faulty booklets due to pages/questions missing or duplicate or not in serial order or any other discrepancy should be got replaced immediately by a correct booklet from the invigilator within the period of 5 minutes. Afterwards, neither the Question Booklet will be replaced nor any extra time will be given.**
   (iii) After this verification is over, the Test Booklet Number should be entered in the OMR Sheet and the OMR Sheet Number should be entered on this Test Booklet.
4. Each item has four alternative responses marked (A), (B), (C) and (D). You have to darken the circle as indicated below on the correct response against each item.
   **Example** : (A) (B) ● (D)
   where (C) is the correct response.
5. Your responses to the items are to be indicated in the **OMR Sheet given to you**. If you mark at any place other than in the circle in the Answer Sheet, it will not be evaluated.
6. Read instructions given inside carefully.
7. Rough Work is to be done in the end of this booklet.
8. If you write your name or put any mark on any part of the OMR Answer Sheet, except for the space allotted for the relevant entries, which may disclose your identity, you will render yourself liable to disqualification.
9. You have to return the test question booklet and OMR Answer Sheet to the invigilators at the end of the examination compulsorily and must not carry it with you outside the Examination Hall.
10. **Use only Blue/Black Ball point pen.**
11. **Use of any calculator or log table etc., is prohibited.**
12. **There is no negative marks for incorrect answers.**

## అభ్యర్థులకు సూచనలు

1. ఈ పుట పై భాగంలో ఇవ్వబడిన స్థలంలో మీ హాల్ టికెట్ నంబరు రాయండి.
2. ఈ ప్రశ్న పత్రము డెభ్బైఐదు బహుళైచ్ఛిక ప్రశ్నలను కలిగి ఉంది.
3. పరీక్ష ప్రారంభమున ఈ ప్రశ్నాపత్రము మీకు ఇవ్వబడుతుంది. మొదటి ఐదు నిమిషములలో ఈ ప్రశ్నాపత్రమును తెరిచి కింద తెలిపిన అంశాలను తప్పనిసరిగా సరిచూసుకోండి.
   (i) ఈ ప్రశ్న పత్రమును చూడడానికి కవర్‌పేజి అంచున ఉన్న కాగితపు సీలును చించండి. స్టిక్కర్ సీలులేని మరియు ఇదివరకే తెరిచి ఉన్న ప్రశ్నాపత్రమును మీరు అంగీకరించవద్దు.
   (ii) **కవరు పేజి పై ముద్రించిన సమాచారం ప్రకారం ఈ ప్రశ్నపత్రములోని పేజీల సంఖ్యను మరియు ప్రశ్నల సంఖ్యను సరిచూసుకోండి. పేజీల సంఖ్యకు సంబంధించి గానీ లేదా సూచించిన సంఖ్యలో ప్రశ్నలు లేకపోవుట లేదా నిజప్రతి కాకపోవుట లేదా ప్రశ్నలు క్రమపద్ధతిలో లేకపోవుట లేదా ఏవైనా తేడాలుండుట వంటి దోషపూరితమైన ప్రశ్న పత్రాన్ని వెంటనే మొదటి ఐదు నిమిషాల్లో పరీక్షా పర్యవేక్షకునికి తిరిగి ఇచ్చివేసి దానికి బదులుగా సరిగ్గా ఉన్న ప్రశ్నపత్రాన్ని తీసుకోండి. తదనంతరం ప్రశ్నపత్రము మార్చబడదు అదనపు సమయం ఇవ్వబడదు.**
   (iii) పై విధంగా సరిచూసుకొన్న తర్వాత ప్రశ్నాపత్రం సంఖ్యను OMR పత్రము పై అదేవిధంగా OMR పత్రము సంఖ్యను ఈ ప్రశ్నాపత్రము పై నిర్దిష్టస్థలంలో రాయవలెను.
4. ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ ప్రతిస్పందనలు (A), (B), (C) మరియు (D) లుగా ఇవ్వబడ్డాయి. ప్రతిప్రశ్నకు సరైన ప్రతిస్పందనను ఎన్నుకొని కింద తెలిపిన విధంగా OMR పత్రవములో ప్రతి ప్రశ్నా సంఖ్యకు ఇవ్వబడిన నాలుగు వృత్తాల్లో సరైన ప్రతిస్పందనను సూచించే వృత్తాన్ని బాల్ పాయింట్ పెన్‌తో కింద తెలిపిన విధంగా పూరించాలి.
   **ఉదాహరణ :** (A) (B) ● (D)
   (C) సరైన ప్రతిస్పందన అయితే
5. ప్రశ్నలకు ప్రతిస్పందనలను ఈ ప్రశ్నపత్రముతో ఇవ్వబడిన OMR పత్రము పైన ఇవ్వబడిన వృత్తాల్లోనే పూరించి గుర్తించాలి. అలాకాక సమాధాన పత్రంపై వేరొక చోట గుర్తిస్తే మీ ప్రతిస్పందన మూల్యాంకనం చేయబడదు.
6. ప్రశ్న పత్రము లోపల ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.
7. చిత్తుపనిని ప్రశ్నపత్రము చివర ఇచ్చిన ఖాళీస్థలములో చేయాలి.
8. OMR పత్రము పై నిర్ణీత స్థలంలో సూచించవలసిన వివరాలు తప్పించి ఇతర స్థలంలో మీ గుర్తింపును తెలిపే విధంగా మీ పేరు రాయడం గానీ లేదా ఇతర చిహ్నాలను పెట్టడం గానీ చేసినట్లయితే మీ అనర్హతకు మీరే బాధ్యులవుతారు.
9. పరీక్ష పూర్తయిన తర్వాత మీ ప్రశ్నపత్రాన్ని మరియు OMR పత్రాన్ని తప్పనిసరిగా పరీక్షపర్యవేక్షకుడికి ఇవ్వాలి. వాటిని పరీక్ష గది బయటకు తీసుకువెళ్లకూడదు.
10. **నీలి/నల్ల రంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.**
11. **లాగరిథమ్ టేబుల్స్, క్యాలిక్యులేటర్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలగునవి పరీక్షగదిలో ఉపయోగించడం నిషేధం.**
12. **తప్పు సమాధానాలకు మార్కుల తగ్గింపు లేదు.**

# EDUCATION

విద్యా

## Paper – III

పేపర్ – III

1. Functions of Educational Philosophy are
   (A) Normative (B) Critical
   (C) Speculative (D) All the above

2. The main aim of Idealistic Education is
   (A) Self realization
   (B) Physical development
   (C) To be practical
   (D) Creation of intuition

3. Epistemology is concerned with
   (A) Values (B) Knowledge
   (C) Truth (D) Skills

4. "Discipline through direct consequence" was propagated by
   (A) Existentialism (B) Naturalism
   (C) Realism (D) Pragmatism

5. Who believe that values are permanent ?
   (A) Naturalists (B) Idealists
   (C) Pragmatists (D) Realists

6. A group consisting of individuals with more or less same age is called
   (A) Primary Group
   (B) Secondary Group
   (C) Peer Group
   (D) Social Group

7. Who told that "school is a miniature society" ?
   (A) Rousseau (B) Frobel
   (C) Montessori (D) John Dewey

1. విద్యావిషయక తత్వశాస్త్రం యొక్క ప్రకార్యాలు
   (A) ప్రమాణపూరితమైనవి (B) విమర్శనాత్మకమైనవి
   (C) ఊహాత్మకమైనవి (D) పైవన్నియు

2. భావవాద విద్యయొక్క ప్రధాన ధ్యేయము
   (A) ఆత్మసాక్షాత్కారము
   (B) భౌతిక వికాసము
   (C) ఆచరణాత్మకంగా ఉండడము
   (D) అంతర్బుద్ధిని సృష్టించడము

3. జ్ఞానమీమాంస దీనికి సంబంధించినది
   (A) విలువలు (B) జ్ఞానము
   (C) సత్యము (D) నైపుణ్యాలు

4. "ప్రత్యక్ష పర్యవసానాల ద్వారా క్రమశిక్షణ"ను ప్రాచుర్యంలోకి తెచ్చినది
   (A) అస్తిత్వవాదము (B) ప్రకృతివాదము
   (C) యధార్థవాదము (D) వ్యావహారిక సత్తావాదము

5. విలువలు శాశ్వతమని ఎవరు నమ్ముతారు ?
   (A) ప్రకృతివాదులు (B) భావవాదులు
   (C) వ్యావహారిక సత్తావాదులు (D) యధార్థవాదులు

6. ఒకే వయస్సు కలిగియున్న వ్యక్తుల సమూహాము పేరు
   (A) ప్రాథమిక సమూహం
   (B) గౌణసమూహం
   (C) సమవయస్కుల సమూహం
   (D) సాంఘిక సమూహం

7. " పాఠశాల ఒక సూక్ష్మరూప సమాజమే" అని పేర్కొన్నదెవరు ?
   (A) రూసో (B) ఫ్రోబెల్
   (C) మాంటెస్సోరి (D) జాన్‌డ్యూయీ

8. Who coined the word "Sanskritization" ?

(A) M. N. Srinivas
(B) M. B. Buch
(C) B. Kuppuswamy
(D) M. Malla Reddy

9. Identify the **true** statement from the following :

(A) A certain level of intelligence is essential for being creative
(B) A highly intelligent person is highly creative
(C) A person with low intelligence can be creative
(D) Intelligence and creativity are not related to each other

10. "Yes I got it !" this emotion comes under

(A) Incubation (B) Illumination
(C) Revision (D) Preparation

11. 'Learning Disabled' children are mostly

(A) Aggressive
(B) Under achievers
(C) Disciplined
(D) Consistent

12. It is a self-reporting technique of assessing personality

(A) Observation
(B) Questionnaire
(C) Rorschack Inkblot test
(D) Objective type test

13. Which of the following statement is **not** correct about guidance ?

(A) Guidance worker maintains confidentiality of information
(B) Guidance worker does not need any special training
(C) Group guidance is a cooperative venture
(D) Guidance is not required for the school children

8. 'సంస్కృతీకరణము' అనే పదాన్ని సృష్టించినదెవరు ?

(A) M. N. శ్రీనివాస్
(B) M. B. బుచ్
(C) B. కుప్పుస్వామి
(D) M. మల్లారెడ్డి

9. క్రింది వాటిలో సరైన ప్రవచనమును ఎంపిక చేయండి

(A) సృజనాత్మకతకు ప్రజ్ఞ కొంతవరకైనా ఉండటం ఆవశ్యకమే
(B) అతి ప్రజ్ఞావంతులు మామూలుగా అతిసృజనాత్మకత కలిగి ఉంటారు
(C) తక్కువ ప్రజ్ఞకలిగిన వారు కూడా సృజనాత్మకతను కలిగి ఉండవచ్చు
(D) ప్రజ్ఞ మరియు సృజనాత్మకత పరస్పరం సంబంధంలేనివి

10. "ఆహా ! నేను కనుగొన్నాను !" అనే ఉద్వేగం దేనికి సంబంధించింది ?

(A) భావోత్పత్తి (B) ప్రకాశం
(C) పునఃశ్చరణ (D) సన్నాహం

11. 'అభ్యసనా అశక్తత' గల బాలలు ఎక్కువగా

(A) కలహశీలురు (B) తక్కువ సాధకులు
(C) క్రమశిక్షణ కలిగినవారు (D) స్థిరంగా ఉండేవారు

12. స్వీయ నివేదిక ఇవ్వగలిగే మూర్తిమత్వ మాపని ఏది ?

(A) పరిశీలనా పద్ధతి
(B) ప్రశ్నావళి
(C) రోషాక్ సిరామరకల పరీక్ష
(D) లక్ష్యాత్మక పరీక్ష

13. మార్గదర్శకత్వమును గురించి క్రింది ప్రవచనాలలో ఏది సరైనది కాదు

(A) మార్గదర్శకత్వాన్ని చేసేవారు విషయాలను రహస్యంగా ఉంచుతారు
(B) మార్గదర్శకత్వాన్ని నిర్వహించే వారికి ప్రత్యేక శిక్షణ అవసరములేదు
(C) సమూహ మార్గదర్శకత్వమనేది సహకారముతో కూడుకొన్న అంశము
(D) పాఠశాల విద్యార్థులకు మార్గదర్శకత్వము అవసరము లేదు

14. Dyscalculia means
(A) Unable to read and write
(B) Unable to do minimum arithmetical problems
(C) Unable to pronounce
(D) Unable to concentrate in the class

15. Complete loss of memory is called
(A) Amnesia
(B) Coma
(C) Paramneth
(D) Trauma

16. Field theory was developed by
(A) Hull (B) Tolman
(C) Lewin (D) Gagne

17. 'Down's Syndrome' means
(A) Physical illness
(B) Mental retardation
(C) Vitamin deficiency
(D) Heart problem

18. The word "Praise" indicates the micro skill
(A) Reinforcement
(B) Stimulus variation
(C) Discussion
(D) Explanation

19. 16-PF personality scale was developed by
(A) Galton (B) Cattle
(C) Binet (D) Guilford

20. The school which attempts to understand a human being as a whole is called
(A) Humanistic school
(B) Gestalt school
(C) Neurotic school
(D) Psychiatric school

14. డిస్క్యాలికులియా అనగా
(A) చదవడం రాయడంలో అశక్తులు
(B) చిన్నచిన్న గణిత సమస్యలు సరిగా చేయలేకపోవడం
(C) సరిగ్గా ఉచ్ఛరించలేకపోవడం
(D) తరగతిగదిలో ఏకాగ్రత చూపలేకపోవడం

15. జ్ఞాపకశక్తిని పూర్తిగా కోల్పోవడాన్ని__________ అంటారు
(A) ఆమ్నీషియా (B) కోమా
(C) పారామ్నెత్ (D) ట్రామా

16. క్షేత్ర సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవారు
(A) హల్ (B) టాల్‌మాన్
(C) లెవిన్ (D) గాగ్నే

17. 'డౌన్స్ సింఢ్రోమ్' అనగా
(A) శారీరిక అస్వస్థత
(B) మానసిక వైకల్యము
(C) విటమిన్ లోపము
(D) గుండె సమస్య

18. 'పొగడ్త' ఏ సూక్ష్మ నైపుణ్యంను తెలియజేస్తుంది ?
(A) పునర్బలనము (B) ఉద్దీపన తేడాలు
(C) చర్చ (D) వివరణ

19. 16-PF అనే మూర్తిమత్వ నికషను అభివృద్ధి చేసినది
(A) గాల్టన్ (B) కాటెల్
(C) బైనే (D) గిల్‌ఫోర్డ్

20. వ్యక్తిని సంపూర్ణంగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నించిన వాదము
(A) మానవతా వాదము
(B) గెస్టాల్టు వాదము
(C) న్యూరోటిక్ వాదము
(D) సైకియాట్రిక్ వాదము

21. Juvenile delinquency refers to

(A) Moral problem

(B) Legal problem

(C) Behavioural problem

(D) Social problem

22. Hull's theory is also known as

(A) Scientific theory

(B) Mathematical theory

(C) Drive reduction theory

(D) Hierarchical theory

23. Sigmund Freud is basically

(A) A Doctor (B) A Psychologist

(C) Neurologist (D) Psychiatrist

24. All the units to which the researcher wants his study's findings to be generalized is called

(A) Population

(B) Sample

(C) Universe

(D) Generalized units

25. A representative portion of population which contains all its characteristics is called

(A) Population

(B) Sample

(C) Universe

(D) Portion of population

26. "There is no significant difference in the mean achievement of students studying through English medium and Telugu medium". This is a

(A) Directional Hypothesis

(B) Null Hypothesis

(C) Hypothesis with logic

(D) Hypothesis without logic

21. బాలనేర ప్రవృత్తి దీనికి సంబంధించినది

(A) నైతిక సమస్య

(B) న్యాయపరమైన సమస్య

(C) ప్రవర్తనా సమస్య

(D) సామాజిక సమస్య

22. హల్ సిద్ధాంతమును ఈవిధంగా కూడా పిలుస్తారు

(A) శాస్త్రీయ సిద్ధాంతము

(B) గణిత సిద్ధాంతము

(C) ఉత్సుకత తగ్గింపు సిద్ధాంతము

(D) క్రమానుగత సిద్ధాంతము

23. సిగ్మండ్ ఫ్రాయిడ్ ప్రధానంగా

(A) ఒక వైద్యుడు

(B) ఒక మనోవిజ్ఞానవేత్త

(C) నాడీరుగ్మతల చికిత్సకుడు

(D) మానసిక వైద్యుడు

24. పరిశోధకుడు తన అధ్యయన ఫలితాలను సాధారణీకరించాలని భావించే అన్ని అంశాలను కలిపి ఇలా అంటారు

(A) జనాభా

(B) ప్రతిచయనం

(C) సార్వత్రిక అంశాలు

(D) సాధారణీకరించబడిన అంశాలు

25. జనాభా లక్షణాలన్నింటిని కలిగి ఉన్న ప్రాతినిధ్య భాగాన్ని __________ అంటారు

(A) జనాభా

(B) ప్రతిచయనము (Sample)

(C) సార్వత్రిక అంశాలు

(D) జనాభాలోని ఒక భాగము

26. ''ఇంగ్లీషు మాధ్యమము మరియు తెలుగు మాధ్యమంలో చదువుతున్న విద్యార్థుల సాధనల అంకమధ్యమాల్లో భేదము ఉపేక్షించేదిగా ఉంది'' ఇది ఒక

(A) నిర్దేశక పరికల్పన

(B) అభేద పరికల్పన (Null Hypothesis)

(C) తార్కిక పరికల్పన

(D) తర్కరహిత పరికల్పన

27. A researcher wants to study classroom teaching of English teachers in secondary schools. She may use _________ as tool of research.

(A) Test

(B) Interview

(C) Questionnaire

(D) Observation Schedule

28. The external validity refers to the extent to which results of a study can be

(A) Generalized from sample to the population

(B) Generalized in similar conditions to population

(C) Generalized population to sample

(D) Generalized in new conditions

29. A pilot study generally should be conducted whenever

(A) Research study involves replication

(B) A new instructional strategy is developed

(C) Large scale survey is conducted

(D) Historical research is conducted

30. Content analysis is mostly used under the category of ___________ research.

(A) Historical

(B) Descriptive

(C) Experimental

(D) Survey

31. For measuring attitude of the people towards teaching profession, you may use

(A) Observation

(B) Test

(C) Scale

(D) Interview

27. ఒక పరిశోధకురాలు మాధ్యమిక పాఠశాలల్లోని ఇంగ్లీషు బోధించే ఉపాధ్యాయుల తరగతి బోధనను అధ్యయనం చేయాలనుకున్నారు. పరిశోధనా ఉపకరణంగా ఆమె ఉపయోగించగలిగేది

(A) నికష (Test)

(B) పరిపృచ్ఛ (Interview)

(C) ప్రశ్నావళి

(D) పరిశీలనా పట్టిక

28. ఒక అధ్యయన ఫలితాల బాహ్య సప్రమాణత (External validity) క్రింది వాటిలో దేనిని సూచిస్తుంది

(A) ప్రతిచయనం నుండి జనాభాకు సాధారణీకరించడం

(B) జనాభాకు సారూప్య పరిస్థితుల్లో సాధారణీకరించడం

(C) జనాభా నుండి ప్రతిచయనానికి సాధారణీకరించడం

(D) క్రొత్త పరిస్థితుల్లో సాధారణీకరించడం

29. క్రింది వాటిలో దేన్ని నిర్వహించిన ప్రతిసారి పూర్వ అధ్యయనాన్ని (Pilot study) సాధారణంగా నిర్వహించాలి ?

(A) ప్రతికృతీకరణ (Replication) అవసరమున్న పరిశోధక అధ్యయనం

(B) ఒక క్రొత్త బోధనా వ్యూహాన్ని అభివృద్ధి చేసినపుడు

(C) భారీఎత్తున సర్వే నిర్వహించి నపుడు

(D) చారిత్రక పరిశోధన నిర్వహించినపుడు

30. క్రింది వాటిలో ఏరకమైన పరిశోధనలో విషయ విశ్లేషణను సర్వ సాధారణంగా ఉపయోగిస్తారు ?

(A) చారిత్రక

(B) వివరణాత్మక

(C) ప్రయోగాత్మక

(D) సర్వే

31. బోధనా వృత్తిపట్ల ప్రజల్లో ఉన్న వైఖరిని మాపనం చేయడానికి మీరు ఉపయోగించేది

(A) పరిశీలన

(B) నికష

(C) మాపని

(D) పరిపృచ్ఛ

32. In which Five Year Plan, Sarva Shiksha Abhiyan (SSA) was introduced to Universalize Elementary Education ?

(A) Eighth Plan (B) Tenth Plan
(C) Ninth Plan (D) Twelfth Plan

33. DPEP stands for

(A) District Primary Education Programme
(B) District Primary Education Policy
(C) Department of Planning Elementary Project
(D) District Primary Education Project

34. In which State is the Kota Open University located ?

(A) Tamil Nadu
(B) Andhra Pradesh
(C) Rajasthan
(D) Uttar Pradesh

35. In which year has the Right to Education Act come in to force ?

(A) 2010 (B) 2009
(C) 2008 (D) 2005

36. Identify the one which consists of the unstated norms, values and beliefs about the social relations of school and classroom life that are transmitted to students

(A) Curriculum
(B) Hidden curriculum
(C) Games
(D) Cultural activities

37. Among the components listed, identify the one which can not be included in the multi-cultural education

(A) Bilingual education
(B) Teacher education
(C) Cultural awareness
(D) Values clarification

32. ఎలిమెంటరీ విద్యను సార్వత్రీకరణం చేయడానికి 'సర్వశిక్షా అభియాన్' (SSA) ను ఏ పంచవర్ష ప్రణాళికలో ప్రారంభించారు ?

(A) ఎనిమిదవ ప్రణాళిక (B) పదవ ప్రణాళిక
(C) తొమ్మిదవ ప్రణాళిక (D) పన్నెండవ ప్రణాళిక

33. DPEP దేన్ని సూచిస్తుంది ?

(A) జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమము
(B) జిల్లా ప్రాథమిక విద్యా విధానము
(C) ఎలిమెంటరీ పరికల్పనలను ప్రణాళిక చేసే విభాగము
(D) జిల్లా ప్రాథమిక విద్యా పరికల్పన

34. కోట సార్వత్రిక విశ్వవిద్యాలయం ఏ రాష్ట్రంలో ఉన్నది ?

(A) తమిళనాడు
(B) ఆంధ్రప్రదేశ్
(C) రాజస్థాన్
(D) ఉత్తరప్రదేశ్

35. విద్యా హక్కు చట్టం ఏ సంవత్సరంలో అమలులోకి వచ్చింది ?

(A) 2010 (B) 2009
(C) 2008 (D) 2005

36. తరగతి గది జీవితంలో మరియు పాఠశాలలోని సామాజిక సంబంధాల్లో అప్రకటిత ప్రమాణాలు, విలువలు మరియు నమ్మకాలను విద్యార్థులకు సంక్రమింపజేసేది

(A) విద్యాప్రణాళిక
(B) దాగిఉన్న విద్యా ప్రణాళిక
(C) క్రీడలు
(D) సాంస్కృతిక కార్యక్రమాలు

37. క్రింద పేర్కొన్న వాటిలో ఏది బహుళ సాంస్కృతిక విద్యలో ఉండదు ?

(A) ద్విభాషా విద్య
(B) ఉపాధ్యాయ విద్య
(C) సాంస్కృతిక స్పృహ
(D) విలువల స్పష్టీకరణ

**38.** What is the latest version of developed "National Curriculum for School Education" ?

(A) 1968 (B) 2012

(C) 2005 (D) 2010

**39.** What do you mean by 'Portfolio Writing' ?

(A) Documentation of students' attendance

(B) Documentation of one's own performances

(C) Diary writing

(D) Letter writing

**40.** Which planning helps the development of a school ?

(A) Perspective Planning

(B) Yearwise Planning

(C) Five Year Planning

(D) Institutional Planning

**41.** NUEPA means

(A) National University of Educational Planning and Administration

(B) National University of Elementary Programme of Administration

(C) National University of Educational Programme and Admissions

(D) National University of Educational Programme for Adults

**42.** By way of proper supervision a competent teacher is one who can

(A) Keep students engaged

(B) Maintain silence in the classroom

(C) Create interest in the subject among the students

(D) Hoping all students pass in the examination

**38.** పాఠశాల విద్యకై అభివృద్ధి చేసిన నూతన జాతీయ విద్యా ప్రణాళికను సూచించిన సంవత్సరం

(A) 1968 (B) 2012

(C) 2005 (D) 2010

**39.** సమగ్ర విషయాల దస్త్రాన్ని రాయడం (Portfolio Writing) అనగా ?

(A) విద్యార్థుల హాజరు వివరాలను రాయడం

(B) వ్యక్తి స్వీయ నిష్పాదనల (Performances) వివరాలను రాయడం

(C) డైరీని రాయడం

(D) లేఖను రాయడం

**40.** పాఠశాల అభివృద్ధికి కావలసిన ప్రణాళిక

(A) సమ్యగ్ దృష్టి ప్రణాళిక

(B) వార్షిక ప్రణాళిక

(C) పంచవర్ష ప్రణాళిక

(D) సంస్థాగత ప్రణాళిక

**41.** NUEPA అనగా

(A) నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్

(B) నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఎలిమెంటరీ ప్రోగ్రాం ఆఫ్ అడ్మినిస్ట్రేషన్

(C) నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్రోగ్రాం అండ్ అడ్మిషన్స్

(D) నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్రోగ్రాం ఫర్ అడల్ట్స్

**42.** సరైన పర్యవేక్షణ ప్రకారం సామర్థ్యం కల ఉపాధ్యాయుడు ఎవరంటే

(A) విద్యార్థులను ఎల్లప్పుడు వివిధ అంశాల్లో నిమగ్నం చేసేవాడు

(B) తరగతిగదిలో నిశ్శబ్దాన్ని పాటింపజేసేవాడు

(C) విషయంపట్ల విద్యార్థుల్లో అభిరుచిని కలిగించేవాడు

(D) పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తీర్ణులు కావాలనుకొనేవాడు

**43.** A good supervisor of an educational institution expects

(A) Name and fame

(B) Financial benefit

(C) Quality of education

(D) More pass percentage

**44.** Which of the following is **not** the functions of leadership ?

(A) Motivating (B) Negotiating

(C) Mentoring (D) Directing terms

**45.** School Education Committees started in Andhra Pradesh in the year

(A) 1986 (B) 1976

(C) 1989 (D) 1998

**46.** NCTE is established through Parliament Act

(A) 1993 Act (B) 1996 Act

(C) 1986 Act (D) 1992 Act

**47.** Right to Education is a

(A) Educational Right

(B) Fundamental Right

(C) Judicial Right

(D) Regional Right

**48.** The process of determining the extent to which educational objectives have been achieved refers to

(A) Educational measurement

(B) Educational objectives

(C) Educational evaluation

(D) Educational assessment

**49.** A teacher evaluates different aspects of students' development like conduct, interest, personality, physical development, learning etc. In this case evaluation is

(A) Continuous (B) Comprehensive

(C) Adequate (D) Relevant

**43.** యోగ్యుడైన పర్యవేక్షకుడు కోరుకునేది

(A) పేరు ప్రఖ్యాతులు

(B) ఆర్థిక లాభం

(C) నాణ్యమైన విద్య

(D) ఎక్కువ ఉత్తీర్ణతాశాతం

**44.** క్రింది వాటిలో నాయకత్వ లక్షణంకానిది

(A) ప్రేరణకల్గించడం (B) సంప్రదించడం

(C) ఉపదేశించడం (D) అజమాయిషీ చేయడం

**45.** ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యా కమిటీలను ఏర్పాటు చేసిన సంవత్సరం

(A) 1986 (B) 1976

(C) 1989 (D) 1998

**46.** NCTE ను ఏపార్లమెంట్ చట్టం ద్వారా స్థాపించారు ?

(A) 1993 చట్టం (B) 1996 చట్టం

(C) 1986 చట్టం (D) 1992 చట్టం

**47.** విద్యాహక్కు ఒక

(A) విద్యాహక్కు

(B) ప్రాథమిక హక్కు

(C) న్యాయ హక్కు

(D) ప్రాంతీయ హక్కు

**48.** విద్యా విషయిక లక్ష్యాలు ఎంతవరకు సాధించబడ్డాయో అని నిర్ధారించే ప్రక్రియను ____________ అంటారు

(A) విద్యావిషయిక మాపనం

(B) విద్యావిషయిక లక్ష్యాలు

(C) విద్యావిషయిక మూల్యాంకనం

(D) విద్యావిషయిక మదింపు

**49.** ఒక ఉపాధ్యాయుడు విద్యార్థుల అభివృద్ధిలో వారి నడవడిక, అభిరుచి, మూర్తిమత్వం, శారీరక వికాసం, అభ్యసనం తదితర అంశాలను మూల్యాంకనం చేస్తే అది ఎటువంటి మూల్యాంకనం ?

(A) నిరంతర (B) సమగ్ర

(C) చాలినంత (D) సంగతమైన (Relevant)

50. One of the new trends in educational evaluation which systematised entire examination system starting setting papers, assessing, declaration of results and preparation of marks sheets etc. is
(A) Use of question bank
(B) Use of internal assessment
(C) Use of semester system
(D) Use of computers

51. There is maximum scope of bluffing in ________ type questions.
(A) Short answer (B) Matching
(C) Essay (D) True-False

52. There is manipulation of objects by the candidates in __________ tests.
(A) Verbal (B) Non-verbal
(C) Diagnostic (D) Performance

53. If a test serves the purpose for which it has been prepared, it is said to possess
(A) Reliability (B) Objectivity
(C) Practicability (D) Validity

54. When students are evaluated against the standards in terms of percentiles, means etc. set on the basis of large group's performance, it refers to
(A) Norm reference testing
(B) Criterion reference testing
(C) Standard reference testing
(D) Objective based testing

55. Which of the following skill is not required for a teacher of teaching 'Educational Technology' ?
(A) Skill of developing hardware
(B) Skill of interaction with his students
(C) Skill of making the students to learn and think independently
(D) Skill of evaluating and reinforcing pupils' learning behaviour

50. పరీక్షా వ్యవస్థ మొత్తాన్ని అనగా ప్రశ్నాపత్రం రూపొందించడం, మదింపు, ఫలితాలను ప్రకటించడం మరియు మార్కుల మెమోలను తయారుచేయడం తదితర పనులన్నీ చేసే నూతన ధోరణుల్లో ఒకటి
(A) ప్రశ్నల నిధిని ఉపయోగించడం
(B) అంతర్గత మదింపును ఉపయోగించడం
(C) సెమిస్టర్ పద్ధతిని ఉపయోగించడం
(D) కంప్యూటర్ల వినియోగం

51. క్రిందివాటిలో ఏ రకమైన ప్రశ్నల్లో బుకాయించడానికి అవకాశం ఎక్కువ ?
(A) లఘు సమాధాన (B) జతపరచడం
(C) వ్యాసరూప (D) సత్యము-అసత్యము

52. క్రింది వాటిలో ఏ రకమైన నికషల్లో అభ్యర్థులు వస్తువులతో తమ హస్తలాఘవ నైపుణ్యాలను ప్రదర్శించెదరు ?
(A) శాబ్దిక
(B) అశాబ్దిక
(C) నిర్ధారణ (Diagnostic)
(D) నిష్పాదన (Performance)

53. ఒక నికషదేనికై ఉద్దేశించె తయారు చేయబడిందో దానిని మాపనం చేయగలిగితే అది కింది వాటిలో దేనిని కలిగి ఉన్నట్లు ?
(A) విశ్వసనీయత (B) వస్తునిష్టత
(C) ఆచరణ యోగ్యత (D) సప్రమాణత

54. పెద్దసమూహం యొక్క నిష్పాదన ఆధారంగా ప్రమాణీకరించిన శతాంశకాలు(percentiles), అంకమధ్యమాలు మొదలగు ప్రమాణాల ననుసరించి విద్యార్థులు మూల్యాంకనం చేయబడితే దానిని ____________ అంటారు.
(A) ప్రమాణ నిర్దేశిత శోధన (B) లక్షణ నిర్దేశిత శోధన
(C) ప్రామాణిక శోధన (D) లక్ష్యాధార శోధన

55. విద్యాసాంకేతిక శాస్త్రాన్ని బోధించే ఉపాధ్యాయునికి ఉండవలసిన నైపుణ్యాల్లో ఏది అవసరం లేదు ?
(A) హార్డ్‌వేర్‌ను అభివృద్ధి చేసే నైపుణ్యం
(B) తన విద్యార్థులతో వ్యవహరించే నైపుణ్యం
(C) విద్యార్థులను స్వతంత్రంగా ఆలోచించేవారిగా నేర్చుకొనే వారిగా తయారు చేసే నైపుణ్యం
(D) విద్యార్థులు అభ్యసించిన ప్రవర్తనలను పునర్బలనం కావించే మూల్యాంకనం చేసే నైపుణ్యం

**56.** The following are the steps to be followed in systems approach to instruction. Identify the correct sequence

I) Formulation of objectives
II) Operation phase
III) Designing and development of the system
IV) Pre-assessment of student-entering behaviour
V) Evaluation of outcomes
VI) Improvement of the system

(A) I, IV, III, II, V & VI
(B) I, II, IV, III, V & VI
(C) II, III, I, VI, V & IV
(D) IV, III, I, II, V & VI

**57.** Which one of the following pairs is correctly matched ?

(A) B. F. Skinner's linear programming has the error rate of 20% in general
(B) Linear programming has the response mode of selecting from the multiple choice
(C) Branching programming has the size of the steps as small as Small, 15 – 25 words
(D) Branching programming has Higher order teaching objectives

**58.** Communication may be categorized into various types in view of the different criteria adopted for this purpose. Choose the category under which "Multimedia" come under

(A) Sensory experiences
(B) Media and channel utilization
(C) Persons involved and the situation prevailed
(D) Verbal and non-verbal communication

**56.** బోధనలో వ్యవస్థీకృత ఉపగమాన్ని (Systems approach) అనుసరించడానికి గల సోపానాలు కింద ఇవ్వబడ్డాయి. వాటిలో సరైన వరుసను గుర్తించండి

I) లక్ష్యాలను రూపొందించడం
II) కార్యసాధక దశ
III) వ్యవస్థను రూపకల్పన చేసి అభివృద్ధి చేయడం
IV) విద్యార్థుల ప్రవేశ ప్రవర్తనను ముందుగా మదింపు చేయడం
V) ఫలితాలను మూల్యాంకనం చేయడం
VI) వ్యవస్థను మెరుగు పరచడం

(A) I, IV, III, II, V & VI
(B) I, II, IV, III, V & VI
(C) II, III, I, VI, V & IV
(D) IV, III, I, II, V & VI

**57.** కింది వాటిలోని జతల్లో ఏది సరిగ్గా జతపర్చబడింది ?

(A) బి.ఎఫ్. స్కిన్నర్ రేఖీయ కార్యక్రమ దోష నిష్పత్తి సాధారణంగా 20 శాతం
(B) రేఖీయ కార్యక్రమం ప్రతిస్పందనా పద్ధతి బహుళైచ్ఛికాలనుండి ఎంపిక చేయడం
(C) శాఖీయ కార్యక్రమ సోపానాల పరిమాణం 15 – 25 పదాలు
(D) శాఖీయ కార్యక్రమము ఉన్నతక్రమ బోధనా లక్ష్యాలు

**58.** భావ ప్రకటన, అవలంబించే వివిధ విధానాలననుసరించి వివిధ రకాలుగా ఉంటుంది. ఆవిధంగా 'బహుళమాధ్యమ' భావ ప్రకటన క్రింద తెలిపిన వాటిలో ఏ రకానికి చెందినది ?

(A) ఇంద్రియ అనుభవాలు
(B) మాధ్యమ మరియు మార్గాల ఉపయోగికత
(C) నిమగ్నమైన వ్యక్తులు మరియు పరిస్థితి ప్రాబల్యం
(D) శాబ్దిక మరియు అశాబ్దిక భావ ప్రకటన

**59.** In Equivalent Talk Category System (ETC) 'Lecture' comes under the description of verbal behaviour,

(A) Restricted thinking
(B) Presenting information
(C) Expanded thinking
(D) Maintain level of participation

**60.** PASCAL refers to

(A) Computer language
(B) Name of a pen drive
(C) Operating system
(D) Ring net work

**61.** On account of _________________ large support base, they can be safely used as servers in WAN.

(A) Micro computers
(B) Mini computers
(C) Mainframes
(D) Super computers

**62.** Where is the Aliyavarjung National Institute for the Hearing Impaired Located ?

(A) Culcutta (B) Mumbai
(C) Hyderabad (D) Dehradun

**63.** Louis Braille was born in the year

(A) 1809 (B) 1890
(C) 1886 (D) 1889

**64.** In which year was the PWD (Persons with Disabilities Act) passed in the Parliament ?

(A) 1986 (B) 1990
(C) 1995 (D) 1969

**65.** Decade of Asia Pacific Disabled was declared in the year

(A) 1990 – 2000 (B) 1995 – 2005
(C) 2000 – 2010 (D) 1993 – 2002

**59.** 'సమతుల్య భాషణ వర్గవ్యవస్థ'లో (ETC) ఉపన్యాసం (Lecture) ఏ శాబ్ధిక ప్రవర్తన కిందకు వస్తుంది ?

(A) పరిమిత ఆలోచన
(B) సమాచార ప్రదర్శన
(C) విస్తరించిన ఆలోచన
(D) భాగస్వామ్య స్థాయిని నిర్వహించేది

**60.** PASCAL అనగా

(A) కంప్యూటర్ భాష
(B) పెన్‌డ్రైవ్ యొక్క పేరు
(C) నిర్వహణా వ్యవస్థ
(D) వలయ నెట్‌వర్క్

**61.** భారీ మద్దతు ఆధారంగా క్రింది వాటిలో దేనిని WAN లో సురక్షిత సర్వర్‌గా ఉపయోగించవచ్చు

(A) సూక్ష్మ కంప్యూటర్‌లు
(B) మినీ కంప్యూటర్‌లు
(C) మెయిన్ ఫ్రేమ్స్
(D) సూపర్ కంప్యూటర్‌లు

**62.** అలీయావర్‌జంగ్ శ్రవణవైకల్య జాతీయ సంస్థ ఎక్కడ ఉన్నది ?

(A) కలకత్తా (B) ముంబయి
(C) హైదరాబాద్ (D) డెహ్రాడూన్

**63.** లూయిస్ బ్రెయిలీ ఏ సంవత్సరంలో జన్మించారు ?

(A) 1809 (B) 1890
(C) 1886 (D) 1889

**64.** పర్సన్స్ విత్ డిసేబిలిటీస్ చట్టం పార్లమెంట్‌లో ఏ సంవత్సరంలో చట్టం చేయబడింది ?

(A) 1986 (B) 1990
(C) 1995 (D) 1969

**65.** ఆసియా పసిఫిక్ డిసేబుల్డ్ దశాబ్దంగా ఏ కాలాన్ని ప్రకటించారు ?

(A) 1990 – 2000 (B) 1995 – 2005
(C) 2000 – 2010 (D) 1993 – 2002

66. Because of the following disabilities children are unable to study in the Integrated schools

(A) Visually Impaired
(B) 100% Hearing Impaired
(C) Orthopaedically Handicapped
(D) Gifted

67. Which National Institute is established in Secunderabad in the State of Andhra Pradesh ?

(A) Aliyavarjung National Institute for the Hearing Impaired
(B) National Institute for the Visually Impaired
(C) National Institute for the Mentally Handicapped (NIMH)
(D) National Institute for the Orthopaedically Handicapped

68. Where is the "Sweekar Rehabilitation Centre" located Andhra Pradesh ?

(A) Rajahmundry (B) Secunderabad
(C) Visakhapatnam (D) Tirupathi

69. NCTE refers to

(A) National Commission for Teacher Education
(B) National Curriculum for Teacher Education
(C) National Council for Teacher Education
(D) National Committee for Tutorial Education

70. NCFTE, 2009 insists on

(A) Product based learning
(B) Process based learning
(C) Teacher centred learning
(D) Lecture based teaching

66. క్రింది తెలిపిన ఏ వికలాంగులు సమీకృత పాఠశాలలో చదువలేరు ?

(A) దృష్టిలోపం కలవారు
(B) వందశాతం బధిరత్వం కలవారు
(C) శారీరక వికలాంగులు
(D) ప్రతిభావంతులు

67. ఆంధ్రప్రదేశ్ లోని సికింద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన జాతీయ సంస్థ ఏది ?

(A) అలీయావర్‌జంగ్ జాతీయ శ్రవణ వికలాంగుల సంస్థ
(B) జాతీయ దృశ్య వికలాంగుల సంస్థ
(C) జాతీయ మానసిక వికలాంగుల సంస్థ (NIMH)
(D) జాతీయ శారీరక వికలాంగుల సంస్థ

68. స్వీకార్ పునరావాస కేంద్రం ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ ఉంది ?

(A) రాజమండ్రి
(B) సికింద్రాబాద్
(C) విశాఖపట్టణము
(D) తిరుపతి

69. NCTE విస్తరించండి.

(A) నేషనల్ కమీషన్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్
(B) నేషనల్ కరికులమ్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్
(C) నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్
(D) నేషనల్ కమిటీ ఫర్ టుటోరియల్ ఎడ్యుకేషన్

70. NCFTE, 2009 దేన్ని ఉద్ఘాటించింది.

(A) ఉత్పత్తి ఆధారిత అభ్యసనం
(B) ప్రక్రియ ఆధారిత అభ్యసనం
(C) ఉపాధ్యాయ కేంద్రిత అభ్యసనం
(D) ఉపన్యాస ఆధారిత బోధన

71. The eighth category in Flander's analysis is
(A) Pupil talk – Initiation
(B) Pupil talk – Response
(C) Teacher talk – Direct influence
(D) Teacher talk – Indirect influence

72. National Education Day is celebrated on
(A) December 30
(B) November 14
(C) November 11
(D) March 31

73. The term assignment strategy of teaching stands for
(A) Self-reporting
(B) Reflective practice
(C) Allotment of duty
(D) Organising activities

74. Identify the kind of evaluation which is **not** used by teachers as a means for controlling teaching-learning
(A) Summative
(B) Diagnostic
(C) Formative
(D) Prior records

75. To which psychological principle of teaching the saying "You can take a horse to water but you can't make him drink" fit in ?
(A) Principle of motivation and interest
(B) Principle of repetition and excercise
(C) Principle of change, rest and recreation
(D) Principle of feedback and reinforcement

71. ఫ్లాండర్ విశ్లేషణలో ఎనిమిదవ విభాగం
(A) విద్యార్థి భాషణ – చొరవ
(B) విద్యార్థి భాషణ – ప్రతిస్పందన
(C) ఉపాధ్యాయ భాషణ– ప్రత్యక్ష ప్రభావము
(D) ఉపాధ్యాయ భాషణ – పరోక్ష ప్రభావము

72. 'జాతీయ విద్యా దినం' జరుపుకొనే తేది
(A) డిశంబరు 30
(B) నవంబరు 14
(C) నవంబరు 11
(D) మార్చి 31

73. బోధనలో 'నియోజన వ్యూహము' దేనికి ప్రతినిధి
(A) స్వీయ నివేదిక
(B) మననశీల ఆచరణ
(C) విధుల కేటాయింపు
(D) కృత్యాల నిర్వహణ

74. భోధనా అభ్యసనను నియంత్రించడానికి ఉపాధ్యాయులు ఉపయోగించని మూల్యాంకన రకాన్ని గుర్తించండి.
(A) సంచిత (Summative)
(B) నిర్ధారణ (Diagnostic)
(C) రూపణ (Formative)
(D) ముందస్తు నమోదు పుస్తకాలు

75. "గుఱ్ఱాన్ని నీటివద్దకు తీసుకువెళ్లగలం కానీ దాని చేత నీటిని తాగించలేము" అనే నానుడి కింద తెలిపిన ఏ మనోవిజ్ఞాన సూత్రానికి వర్తిస్తుంది ?
(A) ప్రేరణ మరియు అభిరుచి సూత్రం
(B) పునరుక్తి మరియు అభ్యాస సూత్రం
(C) మార్పు, విశ్రాంతి మరియు వినోద సూత్రం
(D) పునఃపుష్టి మరియు పునర్బలన సూత్రం

| EDUCATION - PAPER – III | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| (SUBJECT CODE-06) | | | | | | | |
| Q.No | KEY | | Q.No | KEY | | Q.No | KEY |
| 1 | D | | 26 | B | | 51 | C |
| 2 | A | | 27 | D | | 52 | D |
| 3 | B | | 28 | A | | 53 | D |
| 4 | B | | 29 | C | | 54 | A |
| 5 | B | | 30 | B | | 55 | A |
| 6 | C | | 31 | C | | 56 | A |
| 7 | D | | 32 | C | | 57 | D |
| 8 | A | | 33 | A | | 58 | A |
| 9 | A | | 34 | C | | 59 | B |
| 10 | B | | 35 | B | | 60 | A |
| 11 | B | | 36 | B | | 61 | C |
| 12 | C | | 37 | B | | 62 | B |
| 13 | D | | 38 | D | | 63 | A |
| 14 | B | | 39 | B | | 64 | C |
| 15 | A | | 40 | D | | 65 | D |
| 16 | C | | 41 | A | | 66 | B |
| 17 | B | | 42 | C | | 67 | C |
| 18 | A | | 43 | C | | 68 | B |
| 19 | B | | 44 | D | | 69 | C |
| 20 | B | | 45 | D | | 70 | B |
| 21 | C | | 46 | A | | 71 | B |
| 22 | C | | 47 | B | | 72 | C |
| 23 | C | | 48 | C | | 73 | C |
| 24 | A | | 49 | B | | 74 | D |
| 25 | B | | 50 | D | | 75 | A |